మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 42
పేజీలు : 3

శుక్రవారం 29.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ఎదురుపడ్డ ప్రత్యర్థులు

### -రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

**టీ మీడియా,ఆగస్టు 28,కామారెడ్డి:** సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరిశీలించారు. అయితే ఈ సమయంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. నర్మాల ప్రాజెక్ట్ దగ్గరకు కేటీఆర్, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఒకే సమయంలో వచ్చారు. ఈ సందర్భంగా నేతలు ఒకరినొకరు పలకరించుకున్నారు. బండి సంజయ్‌కు కేటీఆర్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. పరస్పరం అభివందనం చేసుకున్నారు కేటీఆర్, బండి సంజయ్. ఘాటు వ్యాఖ్యలతో విమర్శించుకునే రాజకీయ ప్రత్యర్థులు ఒకేసారి ఎదురుపడడంతో ఈ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

# ఒకరు స్వాతి ముత్యం మరొకరు ఆణిముత్యం

## వరద బాధిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే




- సహాయకచర్యలు వేగవంతం చేయాలని ఆదేశం

**టి మీడియా, ఆగస్టు 28,హైదరాబాద్ బ్యూరో:** గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ముందు గా పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, ఉత్పన్నమైన పరిస్థితులు, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శీతక్క, తెలంగాణ చీఫ్ సెక్రటరీతోపాటు, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. స్థానికంగా ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం చెప్పారు. అనంతరం, తెలంగాణ వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు. చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య చాలా తేడా ఉందన్న రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ నిపుణులు సూచించిన చోటనే ఎల్లంపల్లిని నిర్మించారని, నిపుణులు కట్టిన ప్రాజెక్టు కనుకే దశాబ్దాల పాటు నిలబడిందన్నారు. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. అనంతరం మెదక్? జిల్లా పర్యటించిన సీఎం అక్కడి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.







### ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం

మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మేడారం, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారని చెప్పారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి అని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలన్నారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందని ఆయన వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)చెప్పిందన్నారు. నీరు నిల్వచేశాక మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ వెల్లడించారు.

### వరద పరిస్థితులపై అధికారులతో సీఎం సమీక్ష

ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అక్కడి నుంచి మెదక్? జిల్లా పర్యటనకు వెళ్లారు. వరద పరిస్థితులపై మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు 45 నిమిషాలపాటు జరిగిన ఈ మీటింగ్‌లో పలు అంశాలకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద ముప్పు ఇంకా పోలేదని అప్రమత్తంగా ఉండాల్సిందేనని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రోడ్లు తెగిన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌తో పాటు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సీఎంకు ఎంపీ రఘునందన్ విజ్ఞప్తి

మెదక్ పట్టణం పిల్లికొట్టాల్‌లో నీట మునిగిన సబ్ స్టేషన్‌కు బదులు మరో కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయాలని ఎంపీ రఘునందన్?రావు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మెదక్ నుంచి కామారెడ్డి వెళ్లే రహదారిని నాలుగు లేన్లుగా మార్చాలని, నిన్న నీటమునిగిన రామాయంపేట హాస్టల్ భవనాన్ని మరో చోట నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూనే విపత్తు నిధులను కేంద్రం నుంచి తేవాలని రఘునందన్?రావును కోరారు.

## ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వర్షం

# జనజీవనం అస్తవ్యస్తం

- రవాణాకు తీవ్ర అంతరాయం
- విద్యాసంస్థలకు సెలవు ప్రకటన



**టి మీడియా, ఆగస్టు 28,ఖమ్మం బ్యూరో :** ?ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు నీట మునిగి రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఎగువ నుంచి వస్తున్న వరదలతో చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు.

### వరంగల్ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు

భారీ వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా అతలాకుతలమైంది. ములుగు జిల్లా వెంకటాపురం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో జనజీవనం స్తంభించిపోయింది. తాడ్వాయి మండలం కాల్వపల్లి సమీపంలోని వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గుండ్లవాగు ప్రాజెక్టు నిండుకుండలా మారి మత్తడిపోస్తోంది. జంపన్నవాగు ఉద్ధృతికి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుస్సాపూర్ సమీపంలోని లక్నవరం సరస్సులో 34 అడుగుల మేర నీరు చేరింది. లక్నవరం సరస్సుకు పర్యాటకులకు అనుమతి లేదని అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి డివిజన్ సింగరేణి ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. కాకతీయ ఖని-2, 3 ఉపరితల గనుల్లో ఒక షిప్టు కూడా నడిచే పరిస్థితి లేకపోవడంతో బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షంతో ఉపరితల గనుల క్వారీలన్నీ బురదగా మారాయి. కోల్ బెంచ్‌ల్లోకి వరద నీరు చేరడంతో బ్లాస్టింగ్ చేసే అవకాశం లేకుండా పోయింది.మహాముత్తారం మండలంలో కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలు నీటిలో చిక్కుకున్నాయి. వాగుల్లోకి భారీగా వరదనీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పోచంపల్లిలో పిడుగుపాటుకు ఓ రైతుకు చెందిన ఎద్దు మృతి చెందింది. కోనంపేట వాగు కేశవపూర్-నిమ్మగూడెం మధ్య కాజ్‌వేపై నుంచి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దవాగు ఉద్ధృతితో మేడారం వైపుగా వెళ్లే వాహనాలు గంటలతరబడి నిలిచిపోయాయి. ప్రజలు వాగులు దాటకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి తగుచర్యలు చేపట్టారు.

### ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు

భారీ వర్షాలకు ఖమ్మం నగరంలోని పలు గుమ్మాల్లోకి భారీగా వరదనీరు చేరింది. రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. రామకృష్ణాపురం వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో చింతకాని నుంచి ఖమ్మం వెళ్లే రహదారిలో వాహనాలు రాకపోకలు స్తంభించిపోయాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి సద్ది మడుగు, బొగ్గులవాగు పొంగిపొర్లుతోంది.

### విద్యాసంస్థలకు సెలవు ప్రకటన

భారీ వర్షాల నేపథ్యంలో నేడు (గురువారం)ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా నేడు (గురువారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### రానున్న రెండు రోజులు భారీ వర్షాలు

రానున్న రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారుల అప్రమత్తం అయ్యారు. ప్రజలు అత్యవసమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు చేశారు. భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పురాతన ఇళ్లలో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలోని విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్?ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం లేకుండా చూడాలని ఆదేశించారు.







## కామారెడ్డిలో ఖాళీ అవుతున్న ఇళ్లు

- బతుకు జీవుడా అంటున్న జనం
- అతలాకుతలమైన జనజీవనం

**టి మీడియా, ఆగస్టు 28 ,కామారెడ్డి :** భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈ క్రమంలో దోంగ్లి మండలంలోని సిర్పూర్?, పెద్దటాక్లీ గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్? (సలాబత్? పూర్?) ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉంటున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటుంబాలు దోంగ్లి మండల కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### కొట్టుకుపోతున్న వంతెనలు

బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో వరద దాటికి వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్? రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిజామాబాద్? వైపు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.పోచారం జలాశయానికి భారీగా వరద పోటెత్తడంతో మెదక్?, బోధన్? ప్రధాన రహదారిపై హై లెవెల్? వంతెన కొట్టుకుపోయింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపుల వాహనాలు రాకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరోమార్గం నుంచి వాహనాలు రాకపోకలు సాగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

### నిజాంసాగర్‌కు భారీ వరద

జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిజాంసాగర్? జలాశయంలోని ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గురువారం ఉదయం ఎగువ ప్రాంతాల నుంచి 2,31,363 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 24గేట్లను ఎత్తి 1,99,244 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేసినట్లు కామారెడ్డి సీఈ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 17,802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.472 టీఎంసీలు ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మంజీరా నదిలోకి దిగవద్దని సూచించారు. నిజాంసాగర్ జలాశయం దిగువన మంజీరా నది పరివాహక మండలాలైన నిజాంసాగర్, మహమ్మద్ నగర్, బాన్సువాడ మండలంలోని ఆయా గ్రామాల్లో వందల ఎకరాల్లో వరిపంటలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు జుక్కల్ పరిధిలోని కౌలాస్ నాలా జలాశయంలో కూడా వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఆరు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నట్లు ఏఈ సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. జలాశయం ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో 30,682 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో వస్తోందని చెప్పారు. ఆరు గేట్ల ద్వారా నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 458 మీటర్లతో 1.237 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండగా ప్రస్తుతం 457.80 మీటర్ల నీటిమట్టం, 1.188 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు.

## కస్టమర్‌కు తెలియకుండానే లోన్లు, విత్ డ్రాలు

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో మోసం
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**టి మీడియా, ఆగస్టు 28, పుల్వామా :** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఘరానా మోసం బయటపడింది. కస్టమర్లు చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను వారి అనుమతి లేకుండానే విత్ డ్రా చేశారు బ్యాంక్ అధికారులు. ఇంకా వినియోగదారులకు తెలియకుండానే వారి ఖాతాల నుంచి రుణాలను తీసుకున్నారు. నకిలీ ఫిక్స్‌డి డిపాజిట్ పత్రాలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన జమ్ము కశ్మీర్‌లోని షోపియనా, పుల్వామా జిల్లాలోని వినియోగదారులకు జరిగింది. షోపియాన్ బ్రాంచ్‌కు చెందిన కొంతమంది ఖాతాదారులకు ... విత్ డ్రా చేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి.

కస్టమర్‌కు

3లో..

## ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరు

- వారికి తోడుగా నేనున్నా
- రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర

**టి మీడియా, ఆగస్టు 28, సీతామఢీ :** బీజేపీ, ఎన్నికల సంఘం ఓట్లను దొంగిలిస్తే బిహార్? ప్రజలు ఊరుకోరని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేదల పేర్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్ల చోరీ జరిగిందని నిరూపించేందుకు భవిష్యత్?లో మరిన్ని ఆధారాలు చూపిస్తానని చెప్పారు. గురువారం బిహార్‌లోని సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.బిహార్?లో ఓట్ల దొంగిలించడాని ప్రయత్నిస్తున్నారని మాకు తెలుసు. బిహార్ ప్రజలు తెలివైనవారు. అలాగే జాగ్రత్తగా కూడా ఉన్నారు. బీజేపీ, ఎన్నికల కమిషన్ బిహార్?లో ఒక్క ఓటును కూడా దొంగిలించనివ్వరని తెలుసుకోవాలి. మేం

3లో..

## ఫోన్? మాట్లాడాలంటే

# చెట్టు ఎక్కాల్సిందే

## గిరిజన పల్లెల్లో సిగ్నల్స్ లేక ఇబ్బందులు





**టి మీడియా, ఆగస్టు 28, గోపాలపురం :** ఫోన్?లో సిగ్నల్ రాకపోతే ఏం చేస్తాం? కాస్త పక్కకు వెళ్లి మాట్లాడతాం. మరీ వినిపించడం లేదంటే ఫోన్? స్విచ్చాఫ్ చేసి ఆన్ చేసి వాడుతాం. కానీ ఇక్కడ ఫోన్? మాట్లాడాలంటే చెట్టు లేదా గుట్టు ఎక్కాల్సిందే. దేశం సాంకేతికంగా దూసుకుపోతున్నా, ఇంకా కొన్ని గిరిజన పల్లెలకు మాత్రం కనీస సౌకర్యాలు అందడం లేదు. ముఖ్యంగా మొబైల్? సిగ్నల్స్? లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, కుటుంబ సభ్యులతో మాట్లాడాలంటే సిగ్నల్? కోసం చెట్లు, గుట్టలు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాలకు గోపాలపురంలోని వరద పరిస్థితులను అధికారులకు వివరించేందుకు జీపీ ఉద్యోగి నాగేశ్వర్?రావును సిగ్నల్? కోసం చెట్టుఎక్కి మొబైల్? ద్వారా సమాచారం ఇచ్చారు.

### రేషన్, పింఛన్ల పంపిణీలో ఇబ్బంది

వరంగల్? జిల్లాలోని కొత్తగూడ,గంగారం, బయ్యారం, గూడూరు మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో చరవాణీ సిగ్నల్స్? తగ్గిపోతున్నాయి. ఫలితంగా రేషన్, పంపిణీ సమస్యలు తలెత్తుతున్నాయి. సిగ్నల్స్? పాయింట్ల కోసం మరో గ్రామానికి వెళ్లి పింఛన్లను తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ సిగ్నల్? లేకపోవడంతో పలు గ్రామాలకు మే నెల వరకు రికార్డుల ఆధారంగా రేషన్? పంపిణీ చేశారు. అక్కడ గ్రామాల్లో కూడా ప్రక్రియను ఆన్?లైన్? చేయడంతో గ్రామం చివరికి వచ్చి సిగ్నల్? వద్దకెళ్లి లబ్ధిదారుల వేలిముద్రలను తీసుకుంటున్నారు. గ్రామానికొచ్చిన అనంతరం రేషన్?ను ఇస్తున్నట్లు జీసీ సీ నర్సంపేట డివిజన్? మేనేజర్? దేవ్? తెలిపారు.గత ఏప్రిల్?లో గంగారం మండలం పూనుగొండ్లకు చెందిన ఓ గర్భిణికి రాత్రి 11 గంటల సమయంలో పురిటినొప్పులు ప్రారంభయ్యాయి. అంబులెన్స్?కు సమాచారాన్ని చేరవేసేందుకు కుటుంబ సభ్యులు అనేక బాధలు పడ్డారు. అంబులెన్స్?కు ఎలాగోలా సమాచారం అందించినా సిగ్నల్? సమస్యతో 108 సిబ్బంది వారు ఎక్కడున్నారనేది తెలుసుకోలేకపోయారు. ఆ తర్వాత ఎట్టకేలకు ఆమెను ఆసుపత్రికి తరలించారు.

**అత్యవసర పరిస్థితుల్లోనూ కష్టాలే**

అంబులెన్స్?ల కోసం ఫోన్? చేయాలన్నా లేదా బంధువులకు సమాచారం చేరవేయాలన్నా ఇక్కడ ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారు. మొబైల్? సిగ్నల్? కోసం చెట్లపైకి లేదా గుట్టలపైకి వెళ్లాల్సి వస్తోంది. 108 అంబులెన్స్? సిబ్బందికి ఎక్కడ ఉంటారనేది ముందస్తుగా తెలియజేయాల్సి ఉంటుంది. సరైన లొకేషన్? తెలియక గ్రామానికి వచ్చి గ్రామస్తుల సహాయంతో ఇంటిని కనుక్కోవాల్సి వస్తుంది. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా ఈ గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

**కారణాలు ఏంటంటే**

గిరిజన ప్రాంతాల్లో తీవ్రమైన నెట్?వర్క్? సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఇక్కడ సిగ్నల్స్ పెట్టకపోవడానికి కారణాలు ఏంటంటే ఈ గిరిజన గ్రామాల్లో భౌగోళికంగా ఒంటరిగా ఉన్న ప్రాంతాలలో సవాలుతో కూడిన భూభాగాలతో ఉండటం వల్ల సాంప్రదాయ మౌలిక సదుపాయాల విస్తరణ కష్టతరం చాలా ఖరీదైనది. అలాగే ఈ గిరిజనుల కమ్యూనిటీలలో ఇంటర్నెట్?, మొబైల్? నెట్?వర్క్? కవరేజ్?తో సహా ప్రాథమిక డిజిటల్?గా ఎలాంటి సదుపాయాలు గణనీయంగా లేకపోవడం గమనార్హం.

## పూజారిని ఎత్తుకెళ్లిన భక్తులు

### గణపతి పూజ కోసం



**టి మీడియా, ఆగస్టు 28 ,కోహెడ :** వినాయక చవితి అనగానే మనకు గుర్తుకు వచ్చేది ముందుగా గణపతి ప్రతిమ. ఆ తర్వాత మండపం, ఆలంకరణ, నియమం ప్రకారం సామాగ్రి, పూజలు చేయడానికి బ్రాహ్మణుడు కావాలి. ఇవి ఉంటే చాలు గణపతి నవరాత్రులు అన్ని రోజులు స్వామివారి పూజకు ఎలాంటి ఆటంకం అనేది ఉండదు. బుధవారం నవరాత్రుల్లో మొదటిరోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పార్వతీపుత్రుడు విరివిగా పూజలు అందుకున్నాడు. ఉదయం మొదలుపెడితే రాత్రి వరకు పూజలు అవుతూనే ఉన్నాయి. దీని అంతటికీ కారణం బ్రాహ్మణుల కొరత అనే చెప్పాలి.ఎందుకంటే మొదటిరోజు విగ్రహాలను ప్రతిష్ఠించిన అందరూ పూజారుల చేతులు మీదగా పూజలు చేయాలని భావిస్తారు. అయినా ఈ తొమ్మిది రోజులు పూజారులకు ఉన్న డిమాండ్? వేరు. డిమాండ్ పెరిగే సరికి మా గణపతికే ముందు పూజ చేయాలని బ్రాహ్మణుల కోసం మాటల యుద్ధాలే జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం విచిత్రంగా బ్రాహ్మణుడి కోసం వచ్చి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వెళ్లిపోయారు. అదేంటి వాళ్లు ఏమైనా అపహరించారా అంటే కాదనే చెప్పాలి. వారి వినాయకుడి మండపం వద్ద పూజలకు ఆలస్యం అవుతోందని అలా చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్? మీడియాలో వైరల్?గా మారింది.పూర్తి వివరాల్లోకి వెళితే, గణపతి పూజ చేసే ప్రయత్నంలో సిద్ధిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బుధవారం రాత్రి విచిత్ర సంఘటన జరిగింది. గణపతి నవరాత్రి ఉత్సవాలకు మొదటి రోజు కావడంతో వాడవాడలా వినాయకులను ప్రతిష్ఠించిన చోట పూజలు చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగా ఓ పూజారిని కొంతమంది ఇలా తమ గణపతికి పూజ చేయాలని, లేదు తమకే చేయాలని గుంపులుగా ఎగబడ్డారు. ఈ సందట్లోనే ద్విచక్ర వాహనం మీద గణపతి మండపానికి తీసుకెళ్లారు. ఆ పూజారి కోహెడకు చెందిన కనకయ్య కాగా, ఈ వీడియో కాస్త సోషల్? మీడియాలో చక్కర్లు కొడుతోంది.

### రోజంతా వర్షాలు, పూజలు ఆలస్యం

రాష్ట్రవ్యాప్తంగా వినాయకచవితి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజున ఊరూవాడ నియమ నిష్ఠలతో గణనాథునికి పూజలు చేశారు. ఇళ్లలో సైతం విగ్రహాలను ప్రతిష్ఠించి ఆరాధించారు. వివిధ రకాల ఆకృతుల్లో గణపయ్యలను తీసుకొచ్చి ఊరూవాడ సందడి నెలకొంది. అయితే ఉదయం నుంచి ఎడతెరపిలేని వర్షంతో చాలాచోట్ల పూజ ఆలస్యమైంది. రాష్ట్రంలో చాలాచోట్ల భారీవర్షాల వల్ల లంబోదరుడిని తీసుకురావడం ఆలస్యమైంది. ట్రాలీ వాహనాలు దొరకకపోవడం, ట్రాఫిక్ సమస్యలు, వర్షంతో గణపతి మండపాలకు చేరుకునే సరికే మధ్యాహ్నం దాటింది. ఇక విఘ్నాధిపతి పూజకు కావల్సిన పూలు, పండ్లు, పత్రి, ఇతర సామాగ్రి సమకూర్చుకోవడం కూడా ఆలస్యమైంది.దీనికి తోడు తొలిరోజు కావడంతో పూజారుల కొరత. అందుకే చాలాచోట్ల బ్రాహ్మణుల కోసం గణపతి వేడుకల నిర్వాహకులు ఎదురుచూడాల్సి వచ్చింది. కొందరు నిర్వాహకులు తమ వద్దకే ముందు వస్తే చెల్లించే ఫీజు రెట్టింపు ఇస్తామని ఆఫర్ చేసిన వారు లేకపోలేదు. చివరకు ఎన్ని సమస్యలు ఎదురైనా విఘ్నాధిపతి తొలిపూజ రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు ను సందర్శించిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



**టీ మీడియా,ఆగస్టు 28,రామగుండం ప్రతినిధి:**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్, అంతర్గం మండలంలోని, ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోవడంతో,62 గేట్లు ఉండగా..40 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు.ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 3.5 మీటర్ల నీటి ఎత్తు నమోదు కాగా,దాదాపు7లక్షల క్యూసెక్ల నీరు ఇన్‌ఫ్లో వస్తుండగా,6.5 లక్షల క్యూసెక్ల నీటిని ఔట్‌ఫ్లో ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమావేశమై,నీటి పరిస్థితులు మారుతున్న ప్రతిసారీ ప్రజలకు,గ్రామ పంచాయతీలకు,సంబంధిత విభాగాల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.అలాగే వరుసగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదీ తీర ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ విభాగల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా..

- పందులను ఊరికి దూరంగా తరలించాలి..
- వందరోజుల ప్రణాళికలో భాగంగా..వివిధ కార్యక్రమాలు



**టీ మీడియా,ఆగస్టు 28,రామగుండం ప్రతినిధి:**ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పందులను ఊరికి దూరంగా తరలించాలని పందుల పెంపకం దారులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఏసి) జె.అరుణ శ్రీ కోరారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పందుల పెంపకం దారులతో గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ...వివిధ రకాల అంటు వ్యాధుల వ్యాప్తికి,పందులు కారణమవుతున్నదున,జనావాసాల మధ్య వాటి పెంపకం చేపట్టరాదని అన్నారు.నగరంలో పందుల పెంపకం వదిలేస్తే జీవన భృతికి ఇబ్బందికి కలగకుండా కుటుంబంలో ఒకరికి ఏదేని ఒక రంగంలో శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించి,ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు.వెంటనే పందులను జనావాసాల మధ్య నుండి తరలించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం యైటింక్లైన్ కాలనీలో పారిశుద్ధ్యంపై ఇంటింటా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.నీలం,ఆకుపచ్చ,ఎరుపు రంగు డబ్బాల్లో ఏ రకం చెత్త వేయాలో గృహస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డు అధికారులు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు,ఆర్పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## కస్టమర్‌కు తెలియకుండానే లోన్లు, విత్ డ్రాలు




అంతకుముందు 2023లో పుల్వామా బ్రాంచ్ కస్టమర్లకు ఇలాంటి మెసెజ్‌లు వచ్చినట్లు చెబుతున్నారు.నేను తీసుకున్న రూ.1.35 కోట్ల రుణాన్ని చెల్లించి బ్యాంక్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్? పొందాను. కానీ కొన్ని రోజుల తర్వాత నా ఖాతాలో రూ. 1.35 కోట్ల రుణం బ్యాలెన్స్ ఉన్నట్లు చూపించింది. ఇది కేవలం నగదు మోసమే కాదు. బ్యాంక్?పై మేము పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోవడమే. ఫిర్యాదు చేసి దాదాపు రెండు నెలలు అవుతున్నా బ్యాంక్? ఇప్పటికి పట్టించుకోవడం లేదు. విచారణ జరుగుతుందనే చెబుతున్నారు.” (అసిమ్ వాని, ఖాతాదారుడు)

**నమ్మకాన్ని పొగొట్టారు**

“నా భార్య రూ.50 లక్షలు ఫిక్స్?డి డిపాజిట్? చేసింది. అయితే, ఇందులో నుంచి రూ. 19 లక్షలు విత్? డ్రా చేసనట్లు చూసి షాక్? అయ్యాం. ఆమెకు మెసెజ్ రాగానే వెంటనే బ్యాంక్?కు వెళ్లి తనిఖీ చేయగా, ఆమె అనుమతి లేకుండానే నగదు విత్?డ్రా చేశారు. బ్యాంక్?పై మేము పెట్టుకున్న నమ్మకాన్ని పొగొట్టారు.” అని శౌఖత్? అహ్మద్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

మరోవైపు హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?లో ఆర్థిక మోసం, అనుమతి లేకుండా నగదు విత్? డ్రా చేశారనే ఆరోపణలపై జూన్? 23న కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ క్రమంలోనే బ్రాంచ్? అధికారుల సాయంతో దర్యాప్తు చేపట్టారు. బ్యాంక్?లోని నగదు, ఎలక్ట్రానిక్? లెడ్జర్? మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తనిఖీ చేశారు. జూన్ 9న ఎనిమిది మంది కస్టమర్ల ఖాతాల్లోకి రూ.1.35 కోట్ల మొత్తాన్ని బ్యాంకు ఉద్యోగులు జమ చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. ఇందుకోసం వివిధ కస్టమర్ల నుంచి నకిలీ ఫిక్స్?డి డిపాజిట్ రశీదులు, అనుమతి లేకుండానే నగదు విత్? డ్రా చేసినట్లు తేలింది. దీంతో బ్యాంక్?పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఈ ఘటనపై బ్యాంక్? విజిలెన్స్? దర్యాప్తు చేపట్టిందని, కస్టమర్ల ఫిర్యాదులు పరిశీలిస్తుందని హెచ్?డీఎఫ్?సీ తెలిపింది.

## ఆధార్ తరహాలో...

# ‘ఫ్యామిలీ కార్డు

**-సీఎం చంద్రబాబు**

**-ఉల్లి కొనుగోలుపై సమీక్ష**



**టీ మీడియా,ఆగస్టు 28,అమరావతీ బ్యూరో :** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి ఒక ‘ఫ్యామిలీ కార్డు’ కేటాయించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు పూర్తి వివరాలు అందులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉల్లి రైతుల సమస్యలపైనా సమీక్షించిన సీఎం రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చెల్లించి తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు.అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థ, ఉల్లి రైతుల సమస్యలపై విడివిడిగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలని ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సమీక్షలో సీఎం స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ తరహాలో ఈ ఫ్యామిలీ కార్డు ప్రయోజనాలు ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండేలా ప్రతి శాఖను అనుసంధానం చేసుకోవాలన్నారు. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనకబడి ఉన్నందున ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారన్న చంద్రబాబు అందరి అవసరాలను గుర్తించేందుకు ఈ అనుసంధానం ఎంతో కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి ఉండరాదని తేల్చిచెప్పారు. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిదని స్పష్టం చేశారు. ఉమ్మడి కుటుంబాలు ఉంటే పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేయాలని దిశానిర్దేశం చేశారు. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించేందుకు పాపులేషన్ పాలసీని తేవాలని సూచించారు.

### ఉల్లి రైతుల కోసం కీలక నిర్ణయం

అలానే ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉల్లి రైతుల పరిస్థితి, ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లి పంట దెబ్బ తినడంతో పాటు మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు.వచ్చే 10 రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని వివరించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించడంతో పాటు కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టి రైతు బజార్లకు పంపిణీ చేయాలని సూచించారు. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలన్నారు. రైతు నష్టపోకుండా వినియోగదారుడు ఇబ్బంది పడకుండా అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 150 ఉన్న రైతుల బజార్ల సంఖ్యను 200 వరకు పెంచాలని ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు.

## వాతారణ శాఖ మరో బాంబ్

**-వచ్చే 7 రోజులు వర్షాలే వర్షాలు**



**టీ మీడియా,ఆగస్టు 28,అమరావతీ బ్యూరో :** తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ మరోసారి వర్షసూచన చేసింది. తెలంగాణలో రెండు రోజులపాటు, ఏపీలో వారం రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని ప్రకటించింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీన పడినప్పటికీ.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కంటిన్యూ అవుతాయని తెలిపింది. రెండు రాష్ట్రాలకు రాబోయే మూడు రోజులకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీన పడిందని.. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఏపీలోని పలు జిల్లాల్లో మరో వారం రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథకుమార్. అల్పపీడనానికి నైరుతి దిశగా ఉన్న జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా.. అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలో రాబోయే 24గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తాయని.. అందులోనూ.. ఉత్తర తెలంగాణపై అధిక ప్రభావం ఉంటుందన్నారు

## మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పైఅవగాహన

**- డి ఎం హెచ్ ఓడాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి**



**టీ మీడియా,ఆగస్టు 28,పెద్దపల్లి :**పెద్దపల్లి,మంథని,ధర్మారం,సుల్తానాబాద్ ఏరియాలో నిర్వహించుచున్న ప్రైవేట్ ఆసుపత్రులు,క్లినిక్స్,డెంటల్ క్లినిక్స్,ల్యాబ్ లు,డయాగ్నో స్టిక్,ఇమేజింగ్ సెంటర్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమంను గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లోని, సమావేశ మందిరం లో నిర్వహించామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు.ఆసుపత్రులలో బయో జీవ వ్యర్థాల నిర్వహణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం మరియు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే పూర్తి భాధ్యత అని అన్నారు.,మురుగునీటిని బయటకు పంపేవ్యవస్థతో గట్టినేలను కలిగి ఉండి, సులువుగా శుభ్ర పరుచుటకు,అంటు రోగాలు వ్యాప్తిచెందకుండా ఉండాలి.ఈ ప్రదేశానికి సరైన నీటి వసతి కలిగి ఉండి శుభ్రము చేయుటకు అనుకూలంగా ఉండాలి.ఇతరులు, జంతువులు,కీటకాలు, పక్షులు రాకుండా ఈ గదిని తాళంవేసి ఉంచాలి.ఈ గది వ్యర్థాలు సేకరించే వాహనాలు రావడానికి అనుకూలంగా ఉండాలి.ఈ గదికి సూర్యకాంతి సోకకుండా ఉండాలి.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,మంథని,ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలోని ఆసుపత్రులు,క్లినిక్ లు,ల్యాబ్ లు,డెంటల్ క్లినిక్ లు మరియు స్కానింగ్ కేంద్రాలడాక్టర్స్,యాజమాన్యం,సిబ్బంది మరియు వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



**టీ మీడియా,ఆగస్టు 28,రామగుండం ప్రతినిధి:**గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా హడలిపోయాయి.ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు.వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు.దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా చెమటలు కక్కుకున్నాయి.పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

## ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరు



ఇక్కడ ఓటర్ అధికార్ యాత్రలో ప్రారంభించాం. బీజేపీ, ఈసీ కలిసి మీ గొంతును అణచివేయాలని అనుకుంటు న్నారు. అందుకే పేదల ఓట్లను దొంగిలిస్తున్నారు. మీకు తోడుగా నేను నిలబడతా. వారు మీ హక్కులను ఎప్పటికీ అణచివేయలేరు. ఇది కేవలం ఓటు హక్కు గురించి కాదు. ఎందుకంటే ఓటు పోతే భారత్?లోని పేద ప్రజలకు ఏం మిగలదు. ఓటుతో మొదలై తర్వాత రేషన్ కార్డ్, భూమి అలా ప్రతిదీ పోతుంది’ అని రాహుల్ గాంధీ తెలిపారు.ఈ యాత్రలో బిహార్ ప్రజలు మాకు తోడుగా ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు.’ ‘ఈ యాత్రలో చిన్న పిల్లలు కూడా వస్తున్నారు. వారు నా చెవిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్లను దొంగలించారని చెబుతున్నారు. కర్ణాటకలో బీజేపీ ఓట్లను దొంగిలించిందని మేం రుజువు చేసి నిరూపించాం. దీనికి ముందు, బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఇప్పటివరకు, నేను కర్ణాటకకు మాత్రమే రుజువు ఇచ్చా. రాబోయే కాలంలో, లోక్‌సభ ఎన్నికలు, హరియాణా ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ జరిగిందిని ఆధారాలు ఇస్తా. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఓట్లను దొంగిలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తాయని మేం నిరూపిస్తా’ అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు కేంద్రంలో ఎన్?డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని అంతం చేసి రాచరిక ప్రభుత్వాన్ని స్థాపించాలనుకుంటున్నారు’ అని తేజస్వీ యాదవ్ విమర్శిస్తున్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్నికల సంఘం తీరును తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రను చేపట్టారు. ఈనెల 17న ప్రారంభమైంది. మొత్తం 16 రోజుల పాటు 1,300కి.మీ మేర సాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగుస్తుంది.

## అడిషనల్ కమిషనర్ గా..ఏ.మారుతి ప్రసాద్



**టీ మీడియా,ఆగస్టు 28,రామగుండం ప్రతినిధి:**రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా,ఎ.మారుతి ప్రసాద్ గురువారం భాద్యతలు స్వీకరించారు.గతంలో జగిత్యాల, మంచిర్యాల, ఆదిలాబాద్, హుజూర్ నగర్ తదితర మునిసిపాలిటీ లలో కమిషనర్ గా పని చేసి,గ్రేడ్ -1మునిసిపల్ కమిషనర్ గా కొనసాగుతూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఆయనను ప్రభుత్వం జి.ఓ.ఆర్ టి నెం.409 తేదీ 20.08.2025 ద్వారా రామగుండం నగరపాలక సంస్థకు బదిలీ చేసింది.రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ గా ఎం.ఉమా మహేశ్వర్ రావు,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా,పి.వెంకటేశ్వర్లు కూడా ఇటీవల భాద్యతలు స్వీకరించారు.